జనం రిపోర్టర్
జ జనం
జన శ్రేయస్సే మా బాధ్యత

# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 264, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -22 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ప్రపంచంలో ఏపీకి ప్రత్యేక గుర్తింపు తీసుకువద్దాం.. ప్రవాసీ తెలుగువారితో నారా లోకేశ్



2లో

- జ్యూరిచ్ లోని తెలుగు ప్రజలతో మంత్రి భేటీ
- రాష్ట్రంలో పరిశ్రమలు నిర్మించాలంటూ పిలుపు
- ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరిన మంత్రి

# మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది...
# భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనిపిస్తోంది

## అమరావతిలో జీఎల్ సీ సెంటర్... దావోస్ లో ప్రకటించిన సీఎం చంద్రబాబు

- దావోస్‌లో సీఎం చంద్రబాబు రెండో రోజు వరుస భేటీలుం
- సీఐఐ సెంటర్ ను అమరావతి తీసుకువస్తున్నామన్న చంద్రబాబు
- భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి
- టాటా గ్రూప్ సహకారంతో జీఎల్ సీ ఏర్పాటు
- ఒక్కరోజే 15కు పైగా సమావేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి భేటీలు



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు దావోస్ లో పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ముమ్మరంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కీలక ప్రకటన చేశారు. అమరావతిలో టాటా గ్రూప్ సహకారంతో భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) గ్లోబల్ లీడర్ షిప్ ఆన్ కాంపిటేటివ్ నెస్ కేంద్రం మిగతా..2లో

"గుణాత్మక విద్య దిశగా విద్యా వ్యవస్థలో మార్పులు, భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణం వంటి అంశాల్లో సేవలు అందించేందుకు జీఎల్ సీ ఎంతో పేరున్న అంతర్జాతీయ, భారత సంస్థలతో కలిసి పనిచేస్తుంది. శిక్షణ, సలహాలు తదితర సేవల ద్వారా పారిశ్రామిక పోటీతత్వాన్ని పెంపొందించడంపై దృష్టిసారిస్తుంది.

## జవాన్ కార్తీక్ మృతి పట్ల చంద్రబాబు, జగన్ సంతాపం



2

- సైనికులు, ఉగ్ర వాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో కార్తీక్ వీరమరణం
- కార్తీక్ మృతి వార్త కలచివేసిందన్న చంద్రబాబు
- కార్తీక్ ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ అన్న జగన్

## కశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పులు.. ఏపీ జవాన్ మృతి



2

- సోమవారం ఉగ్రవాదులు, జవాన్ల మధ్య ఎదురుకాల్పులు
- ఏపీ జవాను కార్తీక్ కు బుల్లెట్ గాయాలు
- చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస

# పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా
# తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు

## ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు

- స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 55వ వార్షిక సదస్సు మూడు రోజుల పాటు
- ఈసారి సమావేశాల్లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటిలిజెంట్ ఏజ్' అనే థీమ్ ను వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎంచుకుంది
- ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్లో ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు
- అమెజాన్,యుని లివర్,స్కై రూట్ ఏరో స్పేస్,సిఫీ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు
- ఈ నేపథ్యంలో దావోస్‌లో రెండో రోజున పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర అధికారులు సమావేశం





2లో

హైదరాబాద్ : రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దావోస్‌లో . వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో తొలి రోజు ఆయన పాల్గొన్నారు. తొలి రోజున గ్రాండ్ ఇండియా పెవిలియన్ ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రి జయంత్? చౌదరి, మిగతా..2లో

## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు.. గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



2లో

హైదరాబాద్ : విద్యుదుత్పత్తిలో బొగ్గు వినియోగం దాదాపుగా తగ్గినా, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం వల్ల బొగ్గు రంగం రాబోయే కొన్నేళ్లలో ఐదు లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై రాష్ట్రాలు దృష్టి సారించాలని కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరిగిన ఓ జాతీయ సదస్సులో కిషన్ రెడ్డి ప్రసంగించారు. దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరమని, 2040 నాటికి డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అన్నారు. థర్మల్ పవర్ డిమాండ్‌లో 72 శాతం ఫలించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 2014తో పోలిస్తే బొగ్గు ఉత్పత్తి 76 శాతం పెరిగి 2024 నాటికి 997 మిలియన్ టన్నులకు చేరుకుందన్నారు. '2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ బొగ్గు ఉత్పత్తి విలువ దాదాపు రూ.1.86 లక్షల కోట్లు. మిగతా..2లో

## మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు: అమిత్ షా



2

- ఒడిశా-ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్
- మొత్తం 16 మంది మావోలు హతం
- దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామన్న అమిత్ షా

ఢిల్లీ : ఒడిశా-ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో 14 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు కాల్చి చంపాయి.

## కిమ్ జోంగ్ ఉన్ ను గుర్తుకు తెచ్చుకున్న డొనాల్డ్ ట్రంప్



2

దక్షిణ కొరియాలో ఉన్న అమెరికా సైనికులతో మాట్లాడిన ట్రంప్

కిమ్ ఎలా ఉన్నారని ప్రశ్నించిన ట్రంప్

2019లో భేటీ అయిన ట్రంప్, కిమ్

## ఆర్జీ కర్ హత్యాచార కేసు: సీల్దా కోర్టు తీర్పుపై హైకోర్టును ఆశ్రయించనున్న మమత సర్కారు



2

ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషికి జీవితఖైదు

మరణశిక్ష పడకపోవడంపై మమతా బెనర్జీ అసంతృప్తి

కలకత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ లో పిటిషన్ వేయనున్న ఏజీ

## ఢిల్లీ ఎన్నికలు... మరో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ



2

బీజేపీ సంకల్ప్ పత్ర పార్ట్-2ను విడుదల చేసిన అనురాగ్ ఠాకూర్

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి రూ. 15 వేల ఆర్థికసాయం

అర్హులైన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఎన్నికల్లో గెలిచేందుకు ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఓటర్లను ఆకర్షించే హామీలను గుప్పిస్తున్నాయి.

## కరోనాతో అనాథలైన చిన్నారులకు అండగా మోదీ సర్కారు..!

### ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కేర్స్ ఫండ్ ఏర్పాటు

- అనాథ పిల్లలకు అండగా నిలిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఏర్పాటు చేసింది
- దాదాపు 4,500 మంది అనాథ చిన్నారుల సంక్షేమానికి పీఎం కేర్స్ ఫండ్ రూ.346 కోట్లు ఖర్చు
- దేశ వ్యాప్తంగా 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాలకు చెందిన చిన్నారులు ఈ పథకం కింద లబ్ధిదారుల జాబితాలో



PM CARES
Prime Minister's Citizen Assistance and Relief in Emergency Situations Fund

న్యూఢిల్లీ : కరోనా మహమ్మారి ఓ పీడకలగా మిగిలింది. కోవిడ్-19 వైరస్ బారినపడి పలువురు మృతి చెందగా.. వారి పిల్లలు అనాథలుగా మారారు. వారి సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కేర్స్ ఫండ్ ఏర్పాటు చేశారు. అనాథ పిల్లలకు అండగా నిలిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఏర్పాటు చేసింది. ఈ పథకం కింద 4500 మంది లబ్ధిపొందుతున్నారు. కరోనాతో మిగతా..2లో

దేశ వ్యాప్తంగా 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాలకు చెందిన చిన్నారులు ఈ పథకం కింద లబ్ధిదారుల జాబితాలో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మహారాష్ట్రకు చెందిన 855 మంది చిన్నారులు లబ్ధి పొందుతున్నారు. ఉత్తర ప్రదేశ్ నుంచి 467 మంది, మధ్యప్రదేశ్ నుంచి 433 మంది చిన్నారులు లబ్ధిదారులుగా ఉన్నారు. ఇక దక్షిణ భారత్ నుంచి అత్యధికంగా తమిళనాడు నుంచి 426 మంది చిన్నారులు లబ్ధి పొందుతుండగా..ఆంధ్ర ప్రదేశ్ నుంచి 351 మంది లబ్ధిదారులుగా ఉన్నారు.

## ఆ కుటుంబాల మనోవేదనలే.. మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి



2లో

హైదరాబాద్: రాష్ట్రంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన కొనసాగిస్తున్న రాజ్యమిదంటూ ఫైరయ్యారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని చెప్పారు.

## ప్రపంచంలో ఏపీకి ప్రత్యేక గుర్తింపు తీసుకువద్దాం..

# ప్రవాసీ తెలుగువారితో నారా లోకేశ్

అమరావతి : దప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చేలా కలిసి పనిచేద్దామంటూ మంత్రి నారా లోకేశ్ ప్రవాసీ తెలుగు వారికి పిలుపునిచ్చారు. ఏపీ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలంటూ కోరారు. ఈమేరకు దావోస్ లో పర్యటిస్తున్న ఏపీ మంత్రి నారా లోకేశ్ సోమవారం సాయంత్రం జ్యూరిచ్ లోని తెలుగు ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల నాటి సంగతులను గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ప్రవాసీలు చాలామంది రెండు నెలల పాటు సెలవు పెట్టి ఏపీకి వచ్చి కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో సైకో పాలనను తరిమికొట్టేందుకు కలిసికట్టుగా పోరాడామని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ రాష్ట్రం కోసం పనిచేయాల్సిన అవసరం ఏర్పడిందని, రాష్ట్రాభివృద్ధికి మీవంతుగా పాటుపడాలని కోరారు. రాష్ట్రాభివృద్ధిలోనే కాదు రాజకీయంగా కూడా సలహాలు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ పాలనలో తాము దారితప్పుతున్నట్లు అనిపిస్తే సరైన దారిలో పెట్టాల్సిన బాధ్యత కూడా ప్రవాసీలపై ఉందన్నారు. ఏపీ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని నారా లోకేశ్ చెప్పారు. మనమంతా కలిసి వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. కలిసికట్టుగా శ్రమించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుందామని చెప్పారు. విదేశాల్లో ఉంటున్న వారిని ఎన్ఆర్ఐలుగా కాకుండా ఎంఆర్ఐ (మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్) గా భావిస్తామని చెప్పారు. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ వంటి తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్విస్ పారిశ్రామికవేత్తలను లోకేశ్ కోరారు. పదిహేను రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేయడంతో పాటు పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలుచేస్తోందని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

## జవాన్ కార్తీక్ మృతి పట్ల చంద్రబాబు, జగన్ సంతాపం

అమరావతి : జమ్మూకశ్మీర్ లో నిన్న సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందారు. బంగారువాండ్లపల్లె మండలం ఎగువ రాగిమానుపెంటకు చెందిన కార్తీక్ ముష్కరులను ఎదుర్కొంటూ తీవ్రంగా గాయపడి వీరమరణం చెందారు. ఆయన మృతి పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ సీఎం జగన్ కూడా సంతాపం వ్యక్తం చేశారు. కార్తీక్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని చంద్రబాబు అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్తీక్ కు సంతాపం ప్రకటిస్తూ... ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్ స్పందిస్తూ... కార్తీక్ చూపించిన ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ చేస్తున్నానని అన్నారు. ఈ కష్ట సమయంలో కార్తీక్ కుటుంబానికి అండగా నిలుద్దామని చెప్పారు. కార్తీక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పులు.. ఏపీ జవాన్ మృతి

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులు మరో సైనికుడిని పొట్టనబెట్టుకున్నారు. సోమవారం ఉగ్రవాదులకు, జవాన్లకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ జవాను చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఎక్కడికక్కడ పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేసినా, కేంద్ర బలగాలతో నిరంతర పహారా కాస్తున్నా జమ్మూ రీజియన్ లో ఉగ్రమూకలు రెచ్చిపోతూనే ఉన్నాయి. ఉగ్రవాదుల కదలికలపై సమాచారంతో సోమవారం నార్త్ జమ్మూకశ్మీర్ లో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలోనే ఉగ్రవాదులకు, జవాన్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన జవాను పంగల కార్తీక్ కు బుల్లెట్ గాయాలయ్యాయి. గాయపడ్డ కార్తీక్ ను తోటి సైనికులు హుటాహుటిన ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. కాగా, చిత్తూరు జిల్లాలోని బంగారు పాల్యం మండలం రాగి మానుపెంట గ్రామానికి చెందిన పంగల కార్తీక్ 2017లో ఆర్మీలో చేరారు. కార్తీక్ మరణవార్తతో రాగి మానుపెంట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కార్తీక్ ఇటీవల దీపావళి పండుగకు ఇంటికి వచ్చి వారం రోజుల పాటు ఊరిలో సరదాగా గడిపారు. తిరిగి మే నెలలో ఇంటికి వస్తానని చెప్పి కార్తీక్ డ్యూటీకి వెళ్లారని గ్రామస్థులు తెలిపారు.

## మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు: అమిత్ షా

మొదటి పేజి తరువాయి

జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోలు హతమయ్యారు. దీంతో, మొత్తం 16 మంది మావోలు చనిపోయినట్టు పోలీసు అధికారులు తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది గాలింపు జరుపుతున్నారు. మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉండొచ్చని అధికారులు చెపుతున్నారు. మరోవైపు ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ... మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు అని చెప్పారు. మన భద్రతాబలగాలకు ఇదొక గొప్ప విజయమని అన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని చెప్పారు. ఒడిశా, ఛత్తీస్ గఢ్ కు చెందిన బలగాలు, సీఆర్పీఎఫ్ ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయని తెలిపారు. దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని అన్నారు.

# ఢిల్లీ ఎన్నికలు...
# మరో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే మేనిఫెస్టోను ప్రకటించిన బీజేపీ... తాజాగా మరో మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని బీజేపీ తెలిపింది. పాలిటెక్నిక్, ఐటీఐలలో టెక్నికల్ కోర్సులు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు భీమ్ రావ్ అంబేద్కర్ స్టైఫండ్ పథకం కింద ప్రతి నెలా రూ. 1,000 చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తామని పేర్కొంది. యూపీఎస్సీ, స్టేట్ సివిల్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు రూ. 15 వేల ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ సంకల్ప్ పత్ర పార్ట్-2ను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ విడుదల చేశారు. ఆప్ హయాంలో చోటుచేసుకున్న కుంభకోణాలు, అవినీతిపై సిట్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా అనురాగ్ ఠాకూర్ చెప్పారు. సంకల్ప్ పత్ర పార్ట్-1ను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇటీవలే విడుదల చేశారు. గర్భిణీ స్త్రీలకు రూ. 21 వేల ఆర్థికసాయం, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థికసాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై ఎల్పీజీ సిలిండర్లను రూ. 500కే అందించడం వంటివి తొలి మేనిఫెస్టోలో ఉన్నాయి. మరోవైపు బీజేపీ మేనిఫెస్టోపై ఆప్ అధినేత కేజ్రీవాల్ స్పందిస్తూ... బీజేపీ అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య లభిస్తుందా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి ఉచిత విద్య లభిస్తోందని చెప్పారు. ఈ విషయాన్ని ఢిల్లీ ప్రజలు గమనించాలని అన్నారు.ద

## కిమ్ జోంగ్ ఉన్ ను గుర్తుకు తెచ్చుకున్న డొనాల్డ్ ట్రంప్

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ తన పాత మిత్రుడు, ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ను గుర్తుకు తెచ్చుకున్నారు. ప్రమాణస్వీకారం అనంతరం సైనికుల గౌరవార్థం జరిగిన బాల్ డ్యాన్స్ కార్యక్రమంలో ట్రంప్ పాల్గొన్నారు. తన భార్య మెలానియాతో కలిసి డ్యాన్స్ చేశారు. ఆ తర్వాత దక్షిణ కొరియాలో ఉన్న అమెరికా సైనికులకు శాటిలైట్ కాల్ చేశారు. దక్షిణ కొరియాలో ఉన్న సైనికులతో ట్రంప్ మాట్లాడుతూ... 'అక్కడ ఎలా ఉంది? కిమ్ జోంగ్ ఎలా ఉన్నారు? గతంలో ఆయనతో స్నేహ సంబంధాలు నెరిపాను. ఆయన ఒక పట్టాన మాట వినే రకం కాదు' అని అన్నారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2019లో వియత్నాంలో ట్రంప్, కిమ్ జోంగ్ ఉన్ భేటీ అయ్యారు. అయితే, అణ్వాయుధాలను వదిలేసే అంశంలో కిమ్ వెనక్కి తగ్గకపోవడంతో వీరి మధ్య చర్చలు విఫలమయ్యాయి. మరోవైపు ఒక సందర్భంలో కిమ్ అదృశ్యం అయ్యారు. 20 రోజుల తర్వాత బాహ్య ప్రపంచానికి కనిపించారు. అప్పుడు ట్రంప్ స్పందిస్తూ... కిమ్ ఆరోగ్యంగా తిరిగి రావడం సంతోషంగా ఉందని అన్నారు. బైడెన్ అధ్యక్షుడు అయిన తర్వాత ఉత్తర కొరియాతో అమెరికాకు దూరం పెరిగింది. కిమ్ కూడా అమెరికా పట్ల మరింత కఠిన వైఖరితో ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చినా... వ్యక్తిగతంగా ఎలాంటి చర్చలు జరపరాదని ఆయన భావిస్తున్నట్టు సమాచారం.

## ఆర్జీ కర్ హత్యాచార కేసు: సీల్దా కోర్టు తీర్పుపై
# హైకోర్టును ఆశ్రయించనున్న మమత సర్కారు



న్యూఢిల్లీ : దేశంలో సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్ కి కోల్ కతా సీల్దా కోర్టు జీవితఖైదు విధించిన సంగతి తెలిసిందే. అతడు మరణించేవరకు జైల్లోనే ఉండాలని కోర్టు తీర్పు వెలువ రించింది. అయితే, ఈ తీర్పు పలు వర్గాలకు అసంతృప్తి కలిగించింది. ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసి, హత్య చేసిన సంజయ్ రాయ్ కి మరణశిక్ష విధిస్తారని ఆశించిన ఆయా వర్గాలకు నిన్నటి కోర్టు తీర్పు నిరాశ కలిగించింది. పశ్చిమ బెంగాల్ లోని మమతా బెనర్జీ ప్రభుత్వం కూడా ఈ తీర్పు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీల్దా కోర్టు తీర్పుపై హైకోర్టులో సవాల్ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, కలకత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ పిటిషన్ వేయనున్నారు. ఆర్జీ కర్ కేసులో దోషికి మరణశిక్ష విధించాలని ప్రభుత్వం వాదించనుంది. కాగా, నిన్న సీల్దా కోర్టు తీర్పుపై సీఎం మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దోషికి జీవితఖైదు విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన మమతా... ఈ కేసును పోలీసులు విచారించి ఉంటే నిందితుడికి మరణశిక్ష పడేదని, సీబీఐ సరిగా వాదించలేదని విమర్శించారు.

## మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది... భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనిపిస్తోంది

(జీఎల్ సీ) ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు. "గుణాత్మక విద్య దిశగా విద్యా వ్యవస్థలో మార్పులు, భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణం వంటి అంశాల్లో సేవలు అందించేందుకు జీఎల్ సీ ఎంతో పేరున్న అంతర్జాతీయ, భారత సంస్థలతో కలిసి పనిచేస్తుంది. శిక్షణ, సలహాలు తదితర సేవల ద్వారా పారిశ్రామిక పోటీతత్వాన్ని పెంపొందించడంపై దృష్టిసారిస్తుంది. పెట్టుబడులను ఆకర్షించడం, ఉద్యోగాల కల్పన, ఏపీ ఆర్థికాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం, భారత్ విజన్-2047కు తోడ్పాటు అందించడం వంటి అంశాలే లక్ష్యంగా జీఎల్ సీ కార్యాచరణ ఉంటుంది" అని చంద్రబాబు తన ట్వీట్ లో వివరించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు కోసం దావోస్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సీఐఐ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడారు. భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయన్న ఆయన... ప్రపంచ దేశాలకు మనవాళ్లు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఇంకా చంద్రబాబు మాట్లాడుతూ... "మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది. భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగింది. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపెట్టాను. ఎక్కడికి వెళ్లినా ఏపీ పారిశ్రామికవేత్తలే కనిపిస్తున్నారు. భారతీయులు అందిస్తున్న సేవలపట్ల గర్వంగా ఉంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో రాజకీయ అనిశ్చితి ఉంది. కానీ, ఇండియాలో మాత్రం ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. ఇక రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. అన్ని రంగాలలో అభివృద్ధి చేశాం. భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో




ఎంతో కృషి చేశాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ దావోస్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇక ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో రోజు వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రపంచ దిగ్గజ కంపెనీల అధిపతులతో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇవాళ ఒక్కరోజే 15కు పైగా సమావేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి భేటీలలో పాల్గొంటారని తెలుస్తోంది. గ్రీన్ హైడ్రోజన్-గ్రీన్ మాన్యుఫాక్చరింగ్, నెక్స్ట్ పెట్రోకెమికల్ హబ్, ఎనర్జీ ట్రాన్సిషన్, బ్లూ ఎకానమీ సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలకు సీఎం హాజరుకానున్నారు. అలాగే సింగపూర్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ గాన్ కిమ్ యాంగ్, యూఏఈ ఆర్థిక మంత్రితోనూ భేటీ . వెల్స్పన్ చైర్మన్ బీకే గోయింకా, ఎల్జీ కెమ్ సీఈఓ షిన్ హక్ చియోల్, కార్ల్స్‌బెర్గ్ సీఈఓ జాకబ్ ఆరుప్ ఆండర్సన్, టాటా సన్స్ అండ్ టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, వాల్‌మార్ట్ ప్రెసిడెంట్, సీఈఓ కాత్ మెక్‌లే, సిస్కో సీఈఓ చుక్ రాబిన్స్, కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ తదితరులతో పెట్టుబడులపై చంద్రబాబు చర్చించనున్నారు. అంతేగాక బ్లూమ్‌బెర్గ్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించనున్నారు.

## పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధికారులతో సహా ఇతర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఇక రెండవ రోజు జరిగే పలు కార్యక్రమాల్లో సమావేశాల్లో రేవంత్ రెడ్డి బృందం పాల్గొంటుంది. స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 55వ వార్షిక సదస్సు మూడు రోజుల పాటు జరుగుతోంది.ఈసారి సమావేశాల్లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటిలిజెంట్ ఏజ్' అనే థీమ్ ను వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎంచుకుంది. శాస్త్ర సాంకేతిక అధునాతన పరిజ్ఞానానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యూహాల మార్పు,పెరుగుతున్న ఇంధన అవసరాలు సమకూర్చుకోవాలనే ఇతివృత్తంతోనే రౌండ్ టేబుల్ సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు,రాష్ట్రాల ప్రతినిధులతో పాటు ఆయా రంగాలు,పరిశ్రమలకు చెందిన నిపుణులు,పారిశ్రామికవేత్తలు దాదాపు మూడు వేల మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఇటీవల అమల్లోకి వచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ,పునరుత్పాదక ఇంధనం,పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్లో ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ నేపథ్యంలో దావోస్‌లో రెండో రోజున పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర అధికారులు సమావేశమవనున్నారు.అమెజాన్,యుని లివర్,స్కై రూట్ ఏరో స్పేస్,సిఫీ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు జరుపుతారు. అనంతరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సారథ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. ప్రధానంగా ఐటీ,డేటా సెంటర్లు,క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు జరుపనుంది.ఈ సందర్భంగా పలు ఒప్పందాలు చేసుకోనుంది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రానికి ఈసారి భారీ పెట్టుబడులు వస్తాయనే అంచనాలున్నాయి.

## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు..
## గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి




కోల్ రంగం GDPలో 2 శాతం సహకరిస్తుంది' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.8,500 కోట్లతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టును ప్రారంభించిందని కిషన్ రెడ్డి తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ గనుల అన్వేషణను ప్రోత్సహించడానికి ఇప్పటివరకు 329 ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని పేర్కొన్న కిషన్ రెడ్డి, ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడానికి , ఇలాంటి ట్రస్టులను ఏర్పాటు చేయడానికి నిధులను ఉపయోగించాలని రాష్ట్రాలను కోరారు. అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు కేంద్రం మైనింగ్ నిఘా వ్యవస్థను ప్రారంభించిందని, దీనిని అరికట్టేందుకు రాష్ట్రాల సహకారం తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు. గనుల రవాణా బిడ్డింగ్ ద్వారా 2015లో రూ.55,636 కోట్లు రాగా, 2024లో రాయల్టీ రూపంలో రాష్ట్రాలకు రూ.2.69 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కీలకమైన ఖనిజాల అన్వేషణలో దేశం త్వరలో గ్లోబల్ లీడర్‌గా అవతరించనుందని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఖనిజాలను పొందడానికి దేశం ప్రపంచ బిడ్‌లలో పాల్గొంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## కరోనాతో అనాథలైన చిన్నారులకు అండగా మోదీ సర్కారు..!

మొదటి పేజి తరువాయి

తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు మోదీ సర్కారు అండగా నిలిచింది. దాదాపు 4,500 మంది అనాథ చిన్నారుల సంక్షేమానికి పీఎం కేర్స్ ఫండ్ రూ.346 కోట్లు ఖర్చు చేసినట్లు 2022-23 సంవత్సరానికి సంబంధించిన తాజా ఆడిట్ నివేదిక వెల్లడించింది. 2020 మార్చి 11 నుంచి 2023 మే 5 వరకు కరోనా మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులకు అండగా నిలిచేందుకు 2021 మే 29న ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కేర్స్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. అనాథ చిన్నారుల సంక్షేమంతో పాటు సరైన భద్రత కల్పించే లక్ష్యంతో ఈ స్కీమ్‌ను ప్రారంభించారు. ఆరోగ్య బీమా కల్పించడంతో పాటు సరైన విద్యా వసతులతో అనాథ చిన్నారులు తమ జీవితంలో సొంత కాళ్లపై నిలబడేలా ఊతమివ్వడం ఈ పథకం లక్ష్యం. అనాథ చిన్నారులకు 23 ఏళ్ల వయస్సు వరకు అండగా ఉంటూ అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించాలన్న సమున్నత లక్ష్యంతో ఈ పథకం పనిచేస్తోంది. తాజా గణాంకాల మేరకు ఈ పథకం కింద దేశ వ్యాప్తంగా దాదాపు 4,500 మంది అనాథ చిన్నారులు లబ్ధిపొందున్నారు. దేశ వ్యాప్తంగా 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాలకు చెందిన చిన్నారులు ఈ పథకం కింద లబ్ధిదారుల జాబితాలో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మహారాష్ట్రకు చెందిన 855 మంది చిన్నారులు లబ్ధి పొందుతున్నారు. ఉత్తర ప్రదేశ్ నుంచి 467 మంది, మధ్యప్రదేశ్ నుంచి 433 మంది చిన్నారులు లబ్ధిదారులుగా ఉన్నారు. ఇక దక్షిణ భారత్ నుంచి అత్యధికంగా తమిళనాడు నుంచి 426 మంది చిన్నారులు లబ్ధి పొందుతుండగా..ఆంధ్ర ప్రదేశ్ నుంచి 351 మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఈ పథకం కింద ఒక్కో అనాథ చిన్నారికి తిండి, బస వసతులు, పునరావాసం కోసం రూ.10 లక్షల విలువైన ఆర్థిక సాయం కల్పిస్తున్నారు. చిన్నారులకు స్కూల్స్‌లో అడ్మిషన్, ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలు, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా, ఒకటో తరగతి నుంచి 12 వరకు చదివే విద్యార్థులకు రూ.20,000 వరకు వార్షిక స్కాలర్‌షిప్ తదితర వసతులు కూడా కల్పిస్తున్నారు. కరోనా మహమ్మారి ఓ పీడకలగా మాగిలిపోయింది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా కరోనా దెబ్బకు భారీ సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. తల్లిదండ్రులను కోల్పోయిన పలువరు చిన్నారులు అనాథలుగా మారారు. వారికి అండగా నిలిచేందుకు ప్రధాని మోదీ ప్రారంభించిన పీఎం కేర్స్ పథకం ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది.

## తెలంగాణ గవర్నర్ ప్రతిభా అవార్డులు 2024 ప్రకటించిన రాజ్ భవన్.. పూర్తి జాబితా ఇదే




హైదరాబాద్, : వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు అందించే గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం తాజాగా ప్రకటించింది. ఈ అవార్డులకు మొత్తం 8 మంది ఎంపికైనట్లు వెల్లడించింది. ఈ మేరకు జాబితాను వెల్లడించింది. కాగా వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం యేటా ప్రదానం చేస్తుంది. జనవరి 26న గణతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. మొత్తం నాలుగు రంగాలకు చెందిన వారికి ఈ పురస్కారాలు అందించనున్నట్లు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు.దపర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను అందిస్తారు. గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రాష్ట్ర గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రాతెలిపారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీల్లో ఈ అవార్డుల వెంకటేశం ను ప్రధానం చేస్తారని అన్నారు. ఈ అవార్డు కింద రూ.2 లక్షల నగదుతోపాటు, జ్ఞాపిక ఇస్తారు.

అవార్డుకు ఎంపికైన వ్యక్తులు, సంస్థలు ఇవే

దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ ఎం పాండురంగారావు %-% పిబి కృష్ణభారతికి సంయుక్తంగా అవార్డు ప్రధానం చేస్తారు. ఇక సంస్థల విషయానికొస్తే.. ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్.. నాలుగు సంస్థలు అవార్డుకు ఎంపికయ్యాయి.

# ఆ కుటుంబాల మనోవేదనలే.. మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలు. రుణమాఫీ చేయకుండా తీసిన ప్రాణాలు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు.

"ఒకే రోజు నలుగురిని పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిది!
రైతు రాజ్యం కాదిది..రైతు వంచన కొనసాగిస్తున్న రాజ్యమిది!
ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదిది..
తోడేళ్ళలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమిది!
కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్
ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలు
రుణమాఫీ చేయకుండా తీసిన ప్రాణాలు
రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు
ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి
వారి కన్నీళ్లే కపట సర్కార్ ను కూల్చి వేస్తాయి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ కమిటీ..

రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన



కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలం బిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నా భిన్నమైందని విమర్శించారు.

బాధ్యతాయుత ప్రతిపక్షంగా రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

కమిటీలో సభ్యులెవరంటే..?

రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సారథ్యంలోని కమిటీలో సభ్యులుగా మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు ఎంసీ కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనం....

## తెలంగాణా రాష్ట్ర కనీస వేతన సలహా మండలి

### తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి రెండవ బోర్డు సమావేశం.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 21. హైదరాబాద్ స్థానిక అంజయ్య భవన్ కార్మిక కమిషనర్ భవనం, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ అధ్యక్షతన రెండవ బోర్డు మీటింగ్ జరిగింది. కార్మిక నాయకులు పలు విషయాలపై చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కోటి 25 లక్షల మంది మెరుగైన జీతాలు అందించడం కోసం ప్రత్యేక



శ్రద్ధ వహించి, ఈ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, కార్మికుల జీతాలు పెంచడం కోసం అనేక రకాల పరిశోధన చేయడం జరుగుతుందని, త్వరలోనే కార్మికులకు వారి జీవనానికి ఆమోదయోగ్యమైన మెరుగైన వేతన పెంపు జరగబోతుందని తెలియజేశారు. త్వరలోనే పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల శ్రీధర్ బాబు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదంతో మెరుగైన వేతనాలు పెరగబోతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్డు సెక్రటరీ శ్యాంసుందర్ జాజు తో సభ్యులు నరసింహారెడ్డి , శ్రీనివాసరెడ్డి , యూసఫ్ , రాజు ముదిరాజ్ , మీలా జయదేవ్ , బాసాని చంద్రప్రకాష్ , ప్రత్యేక ఆహ్వానితులు ప్రొఫెసర్ సి రవి , లేబర్ డిపార్ట్మెంట్ నుండి బసి రెడ్డి పాల్గొన్నారు.

# కేశోరం ఫ్యాక్టరీ కార్మికులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన సదస్సు.....

## స్వీయ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి....

## -ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్...




రామగుండం(జనం రిపోర్టర్ ): రామగుండం: c జనవరి 21. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వసంత నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఆవరణ లో ట్రాఫిక్ రూల్స్, రాష్ డ్రైవింగ్, త్రీబుల్ రైడింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్, వాహన ధ్రువీకరణ పత్రాల ఉపయోగం పై అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ... ప్రతి ఒక్క ఎంప్లాయి విధిగా ఇంటి నుండి బయటకు వెళ్తున్నారంటే హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, డ్యూటీ సమయం కంటే ముందుగానే బయలుదేరాలని, తొందరపాటు తో అతి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి స్వీయ రక్షణ ముఖ్యం అని, కావున ద్విచక్ర వాహనాలు





నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, అదేవిధంగా తమ వెహికల్ కి ఇన్సూరెన్స్ తీసుకొని ఉండాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ... వాహనాలు నడపరాదు ఫోర్ వీల్ వాహనాలు నడిపినప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలి, ప్రతి ఒక్కరూ కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యతగా ఉండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, డ్రైవింగ్ చేయాలి తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలి, మన నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి,,సెక్యూరిటీ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మాగనూర్ మండలం మందిపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): గత పది సంవత్సరాలుగా ఒక్కటి కూడా రేషన్ కార్డులు పించన్లు ఇందిరమ్మ ఇండ్లు గత ప్రభుత్వాలు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఇచ్చిన రేషన్ కార్డులు మళ్ళీ నేడు మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మాగనూరు మండల కేంద్రంలో ఆయన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరా మాత్మీయ భరోసా వంటి దరఖాస్తుల పరిశీలనలో పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో చెప్పిన వాగ్దానాలన్నిటిలో క్రమం తప్పకుండా ప్రతి ఒక్కటి నెరవేర్చుకుంటూ వెళ్తున్నామని అన్నారు. రైతు రుణమాఫీ మహిళలకు బస్సు విద్యుత్ 500 కే సిలిండర్ వంటి కార్యక్రమాలు ఇప్పటికే అమలు చేశామని తెలిపారు. ఇకనుండి గ్రామసభల ద్వారా అర్హులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ మాగనూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు ఆనంద్ శివరామరెడ్డి. కూన్సి.నాగేంద్రప్ప నరసింహారెడ్డి. మందిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు మహిళలు అధికారులు ఎంపీడీవో. ఎంపీవో అగ్రికల్చర్ అధికారులు పోలీసు సిబ్బంది విద్యుత్ అధికారులు రెవెన్యూ అధికారులు పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# జనవరి 19న జీవిత బీమా జాతీయకరణ దినోత్సవం




అమరచింత, గద్వాల వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):జనవరి 19 జీవిత బీమా జాతీయకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీఈయు హైదరాబాద్ డివిజన్ నాయకుల పిలుపు మేరకు గద్వాల్ ఎల్ఐసి బ్రాంచ్ లో 20.01.2025. రోజున 303. పాలసీలను విక్రయించారు.ప్రీమియం 62 లక్షల పదమూడు వేల రూపాయలు సేకరించారు. అందుకుగాను గద్వాల బ్రాంచ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా గద్వాల బ్రాంచ్ లో 172 మంది ఏజెంట్ లు ఈ బిజినెస్ డే సందర్భంగా పాల్గొన్నారు. ఈ బిజినెస్ లో టాప్ ఏజెంట్ గా భీంపురం శ్రీ నాగేష్ 11 పాలసీలు చేసి రెండు లక్షల 65 వేల ప్రీమియం కలెక్ట్ చేశారు.అందుకుగాను గద్వాల బ్రాంచ్ లో శ్రీ నాగేష్ ను బ్రాంచ్ సీనియర్ మేనేజర్ శ్రీ చండీశ్వర్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు, స్టాఫ్ మిత్రులు ఏజెంట్లు సన్మానం చేశారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి రంగారావు మాట్లాడుతూ జీవిత బీమా జాతీయకరణ దినోత్సవం సందర్భంగా భారతదేశ అంతట ఎల్ఐసి సంస్థ ఒక రూథలు ఊపింది అని చెప్పుకోవచ్చు ఎందుకంటే 23 ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు పోటీ ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ప్రభుత్వ రంగ సంస్థ ఒకే ఒక రోజు 20. తేదీన ఒక్కరోజు మాత్రమే 5 లక్షల 89 వేల 686 పాలసీలను విక్రయించింది. అదే మన ఎల్ఐసి సంస్థ అంతేకాకుండా ఎల్ఐసి ప్రభుత్వ రంగ సంస్థ 1004.74. కోట్ల రూపాయలను సేకరించడం జరిగింది. ఇందులో భారతదేశం అంతటా నాలుగు లక్షల 50 వేల 106 ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు. ఒక్క సౌత్ సెంట్రల్ జోన్ లోనే 94 27 పాలసీలను సేకరించారు. 162.05 కోట్ల ప్రీమియమును సేకరించారు. ఇందుకుగాను 68,162 మంది ఏజెంట్ మిత్రులు పార్టిసిపేట్ చేసినారు. సౌత్ సెంట్రల్ జోన్లో మన హైదరాబాద్ డివిజన్ 58 09 పాలసీలు చేయడం జరిగింది. ప్రీమియం రూపంలో 12.55 కోట్లు స్వీకరించబడింది కావున ఎల్ఐసి సంస్థ లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగ బృందం గాని ఏజెంట్ మిత్రులుగాని ఫీల్డ్ మిత్రులకు అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ ఆఫీసర్ బషీర్ దివాకర్ క్లాస్ టు ఆఫీసర్స్ రాజారెడ్డి శ్రీనివాస్ క్లాస్ త్రీ ఎంప్లాయిస్ పద్మావతి రంగయ్య రాఘవేంద్ర కిషోర్ కుమార్ శేఖర్ మల్లికార్జున్ సుదర్శన్ ఏజెంట్ మిత్రులు శ్రీనివాస్ గౌడ్ రజాక్ రేమటి మురళి మల్లికార్జున్ గౌడ్ అనిల్ కుమార్ తిరుమల యువరాజు చారి పాల్గొన్నారు. సన్మానిస్తున్న ప్రధాన దర్శి రంగారావు

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఆత్మీయ సమావేశం



రేపల్లె (జనం రిపోర్టర్ ):పిడిఎఫ్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్.లక్ష్మణరావు ఆత్మీయ సమావేశం ఈనెల 23వ తేదీన పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి.సుబ్రమణ్యం తెలిపారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్క రోడ్డులో ఉన్న యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం సాయంత్రం 5 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మార్చిలో జరగనున్న కృష్ణ...,గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కార్మిక-ఉద్యోగ- ఉపాధ్యాయ-కర్షక ప్రజసంఘాలు బలపర్చిన కెఎస్.లక్ష్మణరావు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో లక్ష్మణరావు పాల్గొంటారని తెలిపారు. రేపల్లె ప్రాంతంలోని కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, సచివాలయ ఉద్యోగులు, ఇతర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ప్రైవేట్ స్కూల్ టీచర్స్, నిరుద్యోగ యువతీ, యువకులు, వివిధ ప్రజాసంఘాలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధ



రేపల్లె (జనం రిపోర్టర్ ):పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం అనారోగ్యానికి గురై చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల కుటుంబాలు పేదరికం కారణంగా సరైన వైద్యం అందక ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన 6 గురు బాధితులకు రూ.8,05,693 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ పంతాని మురళీధరరావు, టిడిపి గ్రామీణ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ జెడ్పి హెచ్ ఎస్ లో క్రాఫ్ట్ మేళ




చొప్పదండి, (జనం రిపోర్టర్ ):చొప్పదండి మండలం జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో క్రాఫ్ట్ మేళ నిర్వహించడం అయినది లో కాస్ట్ లో కాస్ట్ వ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే వస్తువులను విద్యార్థులతో తయారు చేయించడం అయినది విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయుటకు ఉపాధ్యాయుల సహకారంతో మేళ నిర్వహించడమైనది సందర్శించుటకు గ్రామస్తులు మహిళా గ్రూపు సభ్యులు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. మానవులు నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులన్నింటినీ విద్యార్థులు తమ ఆలోచనలతో లో కాస్ట్ లో కాస్ట్ మెటీరియల్ తయారు చేయడమైనది ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి మాధవరపు శారద సముద్రాల అంజయ్య సంఘం పట్ల సురేందర్ బండపల్లి మల్లికార్జున్ రుషియేంద్రమని ఇందిరా మేడం ప్రదం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఇన్స్పెక్టర్ మొబలైసర్ ముద్దసాని రేఖ మహిళా గ్రూపు సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు.

## వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి ప్రశాంత్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోండి, ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని.మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు.కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యగలరు. ఆలస్యం విషంలి, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడులను మనసా వాచా కర్మణా నమ్మండి" అని వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డిఎస్పీ, ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# పశువైద్య శిబిరం



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులు కు వైద్య సేవలు అందించాలని దృక్పథం తో చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలు లు లో భాగంగా రేపల్లే సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ నాం ఫోచారయ్య గారు ఆదేశాలు మేరకు రేపల్లే మండలం లోని మొల్లగుంట గ్రామం మరియు చెన్నుపల్లివారిపాలెం గ్రామ పంచాయతీ నందు ఈ రోజు పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులు కు నట్టల నివారణ మందులు, తిరగకట్టే పశువులకు పరీక్షలు నిర్వహించి వాటికి అవసరమైన మందులు మరియు చూడి పశువులకు చూడి పరీక్షలు నిర్వహించడం జరిగినది చెన్నుపల్లివారి పాలెం పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గారు ముత్తిరెడ్డి జయ రామయ్య గారు ప్రారంభించి పాడి రైతులకు లివర్ టానిక్ లు, ఖనిజలవణ మిశ్రమం ను అందించారు అని బొబ్బర్లంక పశు వైద్యాధికారి డాక్టర్. పి. మీనాక్షి దేవి గారు తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ఎన్.వర ప్రసాద్, ఎం నవీన్, జి లక్ష్మణ రావు, మాజీ సర్పంచ్ పుల్లారావు మరియు లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, జీఎం దేవర్ధన్ రత్నం బాబురావు గారు పశు సంవర్ధక సహాయకులు కుమారి, స్వాతి , పశువైద్య సిబ్బంది రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

వెల్గటూర్,(జనం రిపోర్టర్ ): వెల్గటూర్ మండలంలోని కుమ్మరి పల్లె ఆదర్శ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది.బీసీ విద్యార్థులు 125 రూపాయలు, ఓసి విద్యార్థులు 200 రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 6వ తేది నుండి ఫిబ్రవరి 28 వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. విద్యార్థులకు ఏప్రిల్ 10 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని సూచించారు.ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# కొత్తవలస సంత మార్కెట్ భూలోక మాంబ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



విజయనగరం (జనం రిపోర్టర్ ): కొత్తవలస సంత మార్కెట్ భూలోక మాంబ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ కొత్తవలస లో ఒకప్పుడు వాలీబాల్ అంటే కొత్తవలస కొత్తవలస అంటే వాలీబాల్ అని గుర్తింపు తెచ్చిన సీనియర్ వాలీబాల్ ప్లేయర్ల ఆధ్వర్యంలో బాలన్న వాలీబాల్ శ్రీను ఈ రోజు కొత్తవలస లో శ్రీరాములు వారి తీర్థామహోత్సవ సందర్భంగా లీగ్ వాలీబాల్ టోర్నమెంట్. టాటా కంపెనీ సౌజన్యం తో విజయలక్ష్మి మూర్తి గారి సహకారం తో వైబవ్ టాటా కంపెనీ ఇంచార్జి గారు వచ్చి టోర్నమెంట్




ను పర్యవేక్షణలో జరిగింది. భోజనాలు. యూనిఫామ్. బాల్స్. కంపెనీ ప్రొవైడ్ చేసారు.ఈ టోర్నమెంట్ వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ . భగవాన్ దాస్ గారు. కృష్ణ రాజు.. సూరిబాబు. %వీరా% గోపమ్మ గారు. సర్పంచ్ రామస్వామి గారు. గోరపల్లి శివగారు. పాల్గొన్నారు మరియు శ్రీ భూలోకమాంబ యూత్ కుర్రవాళ్ళు పాల్గొన్నారు ఈ వాలీబాల్ పోటీల్లో పాల్గొని మొదటి బహుమతిగా గుల్లపల్లి గెలుపొందింది రెండవ బహుమతి విజయనగరం మూడో బహుమతిగా కొత్తవలస డిఫెన్స్ అకాడమీ నాలుగో బహుమతిగా కొత్తవలస గెలుపొందారు

# అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





చొప్పదండి,(జనం రిపోర్టర్ ):అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతె గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు.ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, చొప్పదండి తాసిల్దార్ నవీన్ కుమార్, పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు మహేష్, పెరుమళ్ళ గంగయ్య, విజనపురం చందు,మునిగాల చందు, మునిగాల సుధాకర్ గౌడ్, దేవిడ్, తోడేటి విద్యాసాగర్,మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ విలువలపై విద్యార్థులకు శిక్షణ....-మేజిక్ రాజా..



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 21. లీడర్ తన కేడర్ కన్నా ముందుచూపు గలవాడై మార్గ నిర్దేశనం చేయ గలగాలని ఇంపాక్ట్ ట్రైనర్స్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా, డాక్టర్ దేవి లక్ష్మీ నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక మార్కండే కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో డిసిప్లిన్



కమాండ్ ఫోర్స్ (డిసిఎఫ్) విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ఎలా..?' అనే అంశంపై శిక్షణనిచ్చారు. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు నాయకుడు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని, తాను ముందు నడిచి తన అనుచరులను వెంట నడిపించాలన్నారు. సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండి అనుచరులలో స్ఫూర్తినింపాలన్నారు. ప్రతి పనికి ప్లాన్ బి ప్రణాళికను కూడా సిద్ధం చేసి పెట్టుకోవాలని,



లేటరల్ థింకింగ్ కలిగి ఉండాలని, తన అనుచరుల అభిప్రాయాలను, అడ్డంకులను తెలుసుకుంటూ ఉండాలని, ఏ పనిని ఎవరికి అప్పగించాలో తెలిసి ఉండాలని సోదాహరణంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిఎస్ అమరేందర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకట ఆదిత్య, వేణుగోపాల్, సర్వేశ్, చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కళాశాలలో విజయవంతంగా ముగిసిన వర్క్ షాప్



వేటపాలెం,(జనం రిపోర్టర్ ): సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో డేటా అనలటిక్స్ యూజింగ్ పవర్ బిఐ అనే అంశంపై కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు, అలాగే కంప్యూటర్ సైన్స్ ఎమర్జింగ్ విభాగాలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ ప్రముఖ దిగ్గజ సాఫ్ట్ వేర్ సంస్థ ఐబీఎం, మాస్టర్ ట్రైనర్ ఏలూరి నరేంద్ర ఈ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పై అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ వర్క్ షాప్ ఏపీఎస్ఎస్డిసి, ఐబిఎం, ఎడ్యునెట్ సంస్థల సహకారంతో కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ వర్క్ షాప్ నిర్వహించామన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ ఏలూరి నరేంద్ర మాట్లాడుతూ అప్లికేషన్స్ డిజైన్స్ చేసుకోవడానికి గ్రాఫికల్ ఫామ్ లో ఫలితాలను చూపించడానికి డేటా అనలిటిక్స్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత పెరుగుతుందని, ఈ క్రమంలో మన సమయాన్ని, శక్తిని ఆదా చేస్తుందని, పనులను సులభతరం చేస్తుందన్నారు. అలాగే మిషన్ లెర్నింగ్ తో యంత్రాలను స్మార్ట్ గా మారుస్తుందన్నారు. కార్యక్రమంలో సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ పి హరిణి, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ సి హరికిషన్, ఐ ఓ టి విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఇంద్రనీల్, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె సుబ్బారావు, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డాక్టర్. రమేష్, ఏపీ ఎస్ఎస్డిసి కోఆర్డినేటర్ ఎం ఉమామహేశ్వరరావు, ఏపీ ఎస్ ఎస్ డి సి స్పాక్ డాక్టర్ ఏ తిరుపతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల గ్రామంలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించండి



పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని ప్రజలకు మంచినీటి సరఫరా పూర్తిగా ఆగిపోయిందని స్థానిక పంచాయతీ అధికారులు పంచాయతీ పాలకవర్గం ఈ విషయంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండల అధికారులు అధికారులు జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు యుద్ధ ప్రాతిపదికనపై తగు అవసరమైన చర్యలు తీసుకొని వెనిగండ్ల గ్రామ ప్రజలను నేటి ఎద్దుల నుండి కాపాడాలని ప్రజా సంకల్ప వేదిక ప్రజా సమస్యల పరిష్కార కమిటీ రాష్ట్ర విభాగం అధ్యక్షులు కొండమడుగుల రామిరెడ్డి ఒక ప్రకటనలో మండల జిల్లా అధికారులను కోరారు గత ఐదు రోజుల నుండి నీటి సరఫరా లేదని రెండు మూడు సంవత్సరముల నుండి రెండు లేక మూడు రోజులకు ఒకసారి మాత్రమే మీరు సరఫరా అవుతున్నదని దీనితో గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనై మీరు కొనుగోలు చేస్తున్నారని వృద్ధులు బాలింతలు ఒంటరి మహిళలు పేద ప్రజలు నీరు లేక అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు పశువుల పై ఆధారపడి జీవించేవారు మీరు కొనుగోలు చేయలేక ఏం చేయాలో పాలుపోవడం లేదని పోయడం లేదని ఈ పరిస్థితి ఎన్నడూ లేదని ఆయన తెలిపారుగ్రామంలో నీటి సమస్యను శాశ్వత ప్రతిపాదికన పరిష్కరించేందుకు మండల జిల్లా అధికారులు వెంటనే దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించి వెనిగండ్ల గ్రామ ప్రజలను కాపాడాలని ఆయన కోరారు ఇట్లు కొండమడుగుల రామిరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ప్రజా సమస్యల పరిష్కార విభాగం ప్రజా సంకల్ప వేదిక

## సీఎం చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా: కందుల వేణు వర్ధన్



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా వచ్చిందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. మంగళవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖ ఉక్కు కర్మాగారం మణిహారం అన్నారు. వేలాది మంది తెలుగుజాతి నాయకులు విరోచిత పోరాటాలు త్యాగాల కారణంగా విశాఖ స్టీల్ ప్లాంట్ వచ్చిందన్నారు .ప్లాంట్ ను పునర్ జీవింపజేసేందుకు కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వలనే సహకారం అందిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాలకు రాష్ట్రాన్ని తాకెట్టు పెట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి ఏదో ఒక మంచి వార్తను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని తెలిపారు .కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రుణంతో స్టీల్ ప్లాంట్ కు పునర్ వైభవం వస్తుందన్నారు. రికార్డు స్థాయిలో లాభాలు తెచ్చే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కందుల వేణు వర్ధన్ తెలియజేశారు.

## నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్ను తనిఖీ



రేపల్లె (జనం రిపోర్టర్ ):నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయాన్ని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిడెంట్ బి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేసారు ,ఈ తనిఖీ లో బాగంగా 3 వ విడత ఛలాన వివరాలను తెలుసుకున్నారు మరియు కార్యాలయ పరిధిలోని రికార్డు లను విధిగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలోని జి సీ ఆర్ కేసులను, ఎన్ డి పి ఎల్ ఎన్ డి పి ఎస్మరియు డిపిఎల్ కేసులను మరియు పెండింగ్ ఇన్వెస్టిగేషన్ కేసులను పరిశిలించారు.దానితో పాటు రికార్డ్ అన్నిటిని పరిశిలించి పలు సూచనలు చేసారు. గత నెల మద్యం అమ్మకాలు మరియు మద్యం నిల్వలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి నిర్వహించాబోవు నవోదయం 2.0 గురించి ,బైండ్ ఓవర్ ల గురించి పలు సూచనలు చేసారు.సాక్షి దిన పత్రిక లో వచ్చిన ' ప్రజల వద్దకే మద్యం ' గురించి ఆరా తీశారు,ఈ తనిఖిలలో ఎస్ హెచ్ ఓ అయినటువంటి మార్టురి శ్రీ రామ్ ప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయి: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా (జనం రిపోర్టర్ ):నవాబ్ పేట్ మండల పులుమామిడి, గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఫుల్ మామిడి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్లే ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆయన మాట్లాడుతూ. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్న పేద ప్రజలందరికీ అనేక రకరకాలుగా పథకాలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు దానిని దృష్టిలో ఉంచుకొని గత వారం నుండి మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుబంధు ఇలా అనేక పథకాలను ఆవిష్కరించి ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.గ్రామంలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు రేషన్ కార్డుల గురించి 185, దరఖాస్తులు, మరియు రైతుబంధు పథకానికి 16 మంది దరఖాస్తు చేసుకున్నారు, ఇందిరమ్మ ఇండ్లకు 823 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందిరమ్మఆత్మీయ భరోసా పథకనికి 45 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల పంపిణీపథకాల పై నిర్వహించిన ప్రజాపాలన



నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు , రైతుబంధు కు దరఖాస్తులు అర్కతల, కేశవ్ పల్లి, లింగంపల్లి, మాదారం, మమదనపల్లి, నాగిరెడ్డిపల్లి, ఫుల్ మామిడి, మొత్తం కలిపి ఏడు గ్రామాలకు వచ్చిన దరఖాస్తులు 61 వచ్చాయని అధికారులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వచ్చిన దరఖాస్తులు, 46, అదేవిధంగా రేషన్ కార్డ్ వచ్చిన దరఖాస్తులు 378, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు వచ్చిన దరఖాస్తులు



14 ఇవన్నీ కలిపి ప్రతి గ్రామానికి వచ్చిన దరఖాస్తులు 164, కేశవ్పల్లి 84, లింగంపల్లి 89, మాదారం 12, మమతాన్పల్లి 28, నాగిరెడ్డిపల్లి 36, ఫుల్ మామిడి 176, ఈ ప్రభుత్వం ఇచ్చిన పథకాలకు దరఖాస్తులు పూర్తిగా వచ్చిన మొత్తం 589. వచ్చాయనిగ్రామసభలలో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. ఈ కార్యక్రమానికి నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, మండల తాసిల్దారు జయరాం, ఎంపీడీవో, అనురాధ, ఎస్సై అరుణ్ కుమార్,గ్రామ స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఏఈఓ జ్యోతి, ఏపీవో లక్ష్మీదేవి, ఈసీ జ్యోతి, టి ఏ విష్ణువర్ధన్ రెడ్డి,గ్రామం పంచాయతీ కార్యదర్శి నితిన్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రయ్య, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుధాకర్, పంచాయతీ కరబర్ మల్లేష్, పద్మజ, గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధపార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి లో బాలికా సాధికారత మిషన్-2024 శీతాకాలపు వర్క్షాప్ ప్రారంభించిన జిఎం....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 21. బాలికా సాధికారత మిషన్ -2024 5 రోజుల శీతాకాలపు వర్క్షాప్ను 2024 జనవరి 21న.రామగుండం ఎన్టిపిసి లో జనరల్ మేనేజర్ అలోక్ కుమార్




త్రిపాఠి, ప్రారంభించారు. ఎకె త్రిపాఠి ఈ రిఫ్రెషర్ కోర్సులో చురుకుగా పాల్గొనేలా బాలికలను ప్రేరేపించుతు,బాలికా సాధికారత మిషన్ అనేది ఎన్టిపిసి యొక్క సిఎస్ఆర్ యొక్క ఫ్లాగ్షిప్ ప్రోగ్రామ్, ఇది సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపుతుందని కూడా ఆయన అన్నారు.విద్యార్థులందరికీ తదుపరి స్టడీ కిట్లను




పంపిణీ చేశారు. శీతాకాలపు వర్క్షాప్ కోసం 50 మందికి పైగా అమ్మాయిలు నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి జ్యోతాసనా త్రిపాఠి, బాల్ భవన్ ఇన్ఛార్జ్ శ్రీమతి రూప సింఘా రాయ్, డిఎంఎస్ సీనియర్ సభ్యురాలు శ్రీమతి మల్లిక, డిఎంఎస్ ఇతర సభ్యులు, జిఇఎమ్ బాలికల తల్లిదండ్రులు, హెచ్ఆర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత మునిసిపాలిటీలోని 1, 4, 5, 6, 9 వార్డుల్లో గ్రామసభలు




**అమరచింత (వనపర్తి ప్రతినిధి )(జనం రిపోర్టర్ ): రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో మంగళవారం వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని 1, 4 ,5 ,6 ,9 వార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. పథకాల విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందనీ అధికారులు తెలిపారు. గ్రామాల్లో గ్రామ సభలు ,వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ ,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.**

## పథకాల కోసం అర్హులు
### దరఖాస్తు చేసుకునేలా ప్రజలందరికి అవగాహన కల్పించాలి
### ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ
### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





వరంగల్ (జనం రిపోర్టర్ ):కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు 4 పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు దుగ్గొండి మండలం చాపలబండ గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అప్లికేషన్లు స్వీకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి



మాట్లాడుతూ ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.నేటి నుంచి ఈ నెల 26 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం,భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం,గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు.గత ప్రభుత్వం పదేళు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్నామన్నారు.లి ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవోకు
### వినతి పత్రం అందజేసిన,సిపిఐ మండల కార్యదర్శిసాకే గంగాధర్






నార్పల(జనం రిపోర్టర్ ): మండల కేంద్రం నందు సర్వేనెంబర్ 196 197 11 గత ప్రభుత్వం అనార్హులై నటువంటి వారికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది ఈ ప్రభుత్వం వచ్చినప్పటికీ స్వయాన్ని ఎమ్మెల్యే గారు అనర్హులందరినీ తీసివేసి అర్హులైన వారు ఎవరైతే ఉన్నారో వారందరికీ ఇంటికి పట్టాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది ఇప్పటికీ ఏడు నెలలు గడుస్తున్నా కూడా అర్హులు ఎవరు అనేది అధికారులు ఇంతవరకు అయినా కూడా తేల్చలేదు కనుకనే ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజమైనటువంటి పేదల అర్హులు ఉంటే వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా సిపిఐ కాలనీ నందు సిసి రోడ్లు విద్యుత్ స్తంభాలు లేక ప్రజల చానా ఇబ్బందులు గురవుతున్నారు వెంటనే విద్యుత్తు తీసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర సహాయ కార్యదర్శి రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద పెద్ద సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజ్ పెద్దక్క నారాయణప్ప అల్తాఫ్ సీనా శంకర్ సూరి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

## అమెరికాలో సాం పెట్రోడ ని
### మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 21.మంగళ వారం అమెరికాలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ దగ్గరి సన్నిహితులు, సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సేమ్ పెట్రోడ ని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, వారి సతీమణి మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్.సామ్ పెట్రోడ మాట్లాడుతూ... నాకు ఇల్లినాయిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సాధారణంగా ఇల్లినాయిస్ టెక్ , ఐఐటి అని పిలుస్తారు , ఇది యునైటెడ్ స్టేట్లోని ఇల్లీ నైస్ లోని చికాగోలో ఉన్న ఒక ప్రైవేట్ పరిశోధన విశ్వవిద్యాలయం 1840 వరకు దాని చరిత్రను అనుసరించి,





1940 లో ఆర్మర్ ఇన్స్టిట్యూట్, లూయిస్ ఇన్స్టిట్యూడ్ల విలీనంపై ప్రస్తుత పేరు స్వీకరించబడింది. విశ్వవిద్యాలయం ఆర్కిటెక్చర్ బిజినెస్ కమ్యూనికేషన్స్ డిజైన్ ఇంజినీరింగ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ,ఇన్ఫెక్షన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, లా సైకాలజీ సైన్స్ ఇది ఆర్2 డాక్టర్ డాక్టర్ యూనివర్సిటీలు హై రీసర్చ్ యాక్టివిటీలో వర్గీకరించబడింది.విశ్వవిద్యాలయం యొక్క చరిత్ర ఆత్మక మూలాలు యునైటెడ్ స్టేట్లోని అనేక 19 శతాబ్దపు ఇంజనీరింగ్, వృత్తిపరమైన విద్యాసంస్థలలో ఉన్నాయి. 20% శతాబ్ద మధ్యలో దాని క్యాంపస్ ను రూపొందించ పడింది. డిన్నఫ్ ఆర్కిటెక్చర్ లు లుడ్విన్ మిస్వాన్ దేర్ రోహే యొక్క పని ద్వారా ఇది ఆధునిక వస్తునంలోని పోవడంతో దగ్గరికి సంబంధం కలిగి ఉంది. ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ చికాకో కెంట్ కాలేజ్ ఆఫ్ ల, విడ్వెస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కూడా ఇల్లినీయస్ టెక్లో విలీనం చేయబడ్డాయి అన్నారు.వీరి వెంట సమ్ సంబంధించిన బృందం తదితరులు ఉన్నారు.

## ఘనంగా అన్న సమారాధన



మొగల్తూరు,(జనం రిపోర్టర్ ): మొగల్తూరు గ్రామ దేవత శ్రీ నడివీధి ముత్యాలమ్మ అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. ప్రతీ ఏటా సంక్రాంతి సమయంలో అమ్మవారి జాతర నిర్వహించిన అనంతరం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే అన్న సమారాధనను మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమారాధనను మొగల్తూరు ఎస్ఐ జి.వాసు ప్రారంబించారు. సుమారు 5వేల మంది అమ్మవారి భక్తులు ఈసమారాధనలో పాల్గొన్నారు.

## విఆర్వో డేవిడ్ రాజు మృతికి పలువురి సంతాపం.



మొగల్తూరు,(జనం రిపోర్టర్ ):నరసాపురం మండలం తూర్పుతాళ్ళు గ్రామంలో విఆర్వోగా విధులు నిర్వహిస్తున్న పల్లికొండ డేవిడ్ రాజు (58) అకస్మిక మృతికి పలువురు సంతాపం తెలిపారు. మొగల్తూరుకు చెందిన డేవిడ్ రాజు మొగల్తూరు రెవెన్యూ కార్యాలయంలోనే సుదీర్ఘకాలం విధులు నిర్వహించారు. ఇటీవల మండలంలోని పాతపాడు గ్రామం నుండి మూడు నెలల క్రితం నరసాపురం మండలం తూర్పుతాళ్ళుకు బదిలీపై వెళ్ళారు. డేవిడ్ రాజు మృత దేహన్ని మొగల్తూరు లోని ఆయన స్వగృహనికి తీసుకువచ్చారు. నరసాపురం ఆర్డీవో దాసిరాజు, మొగల్తూరు, నరసాపురం తహసీల్దార్లు రాజరాజేశ్వరీ, రాజ్ కిషోర్, రేషన్ డీలర్లు, ఆయన స్నేహితులు, పలువరు ప్రజాప్రతినిధులు మృతదేహన్ని సందర్శించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

## పథకాల కోసం అర్హులు
### దరఖాస్తు చేసుకునేలా ప్రజలందరికి అవగాహన కల్పించాలి...
### అర్హులైన లబ్దిదారులు ఆందోళన చెందవద్దు
### ప్రతి ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 21. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 4 పథకాల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా, మంగళ వారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 31వ. డివిజన్ పరిధిలో గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, అడిషనల్ కలెక్టర్ వేణు,నగర




మేయర్ బంగి అనిల్ కుమార్ , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి , స్థానిక రామగుండం ఎమ్మార్వో , పిసిసి సెక్రటరీ కాల్వ లింగస్వామి , గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, ముస్తఫా, గడ్డం శేఖర్, నాయిని ఓదెలు, కళ్యాణి సింహాచలం, ఇండ్ల ఓదెలు, అల్లి శంకర్ తో పాటు 31 డివిజన్ కు సంబంధించి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు మంగళ వారం నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.నేటి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు.దీనిపై అర్హులు ఏలాంటి



ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు.గత ప్రభుత్వం పదేళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదలకు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు, రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.

## చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద అధిక మొత్తంలో
### గంజాయిని స్వాధీనం చేసుకున్న జగ్గయ్యపేట పోలీసులు



(జనం రిపోర్టర్ ): సుమారు 30 లక్షలు విలువైన 218 కేజీల గంజాయి మరియు రెండు కార్లు స్వాధీనం. రాష్ట్ర ప్రభుత్వం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి ఎస్ ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా అనేది లేకుండా చేయడానికి పటిష్టమైన నిఘాతో పలు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజ శేఖర బాబు ఐ. పి ఎస్ కు రాబడిన సమాచారం మేరకు రూరల్ డి. సి. పి కె ఎం.మహేశ్వర రాజు ఐ. పి. ఎస్ సూచనలతో నందిగామ ఏ. సి. పి. ఎ.బి. జి. తిలక్ పర్యవేక్షణ లో జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్. ఐ వారి సిబ్బంది కలిసి ఈరోజు చిల్లకల్లు టోల్ ప్లాజా సమీపంలో వాహన తనిఖీలను నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న రెండు కార్లను మరియు నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 218 కేజీల గంజాయిని, గంజాయి తరలించడానికి ఉపయోగించిన రెండు కార్లను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.

### నిందితుల వివరాలు:

1. అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన బియ్యాల నాగేశ్వరరావు (33సం )2. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన అనుమాల ప్రసాద్ (55సం )3. అనకాపల్లి జిల్లా రావికమతం మండలం మరుపాక గ్రామానికి చెందిన తలారి రమణ (29సం )4. నర్సీపట్నం మండలం, పాత బైపు రెడ్డి పాలెం గ్రామానికి చెందిన బైపు రెడ్డి ఎల్లయ్య (31సం ) ఈ నలుగురు నిందితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించి జల్సాలు చేయాలనే ఉద్దేశంతో హైదరాబాదులో గంజాయికి మంచి గిరాకీ ఉంది, వారికి దగ్గరలోని ఒరిస్సా రాష్ట్రంలో గంజాయి చాలా తక్కువ రేటుకు లభిస్తుంది వాటిని తీసుకొని హైదరాబాద్ తీసుకువెళ్లి అక్కడ ఎక్కువ రేటు అమ్మితే అతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని నిర్ణయించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమీపంలోని ఒరిస్సా బోర్డర్ తండాలలో వారి వద్ద నుండి తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి వాటిని రెండు కార్లలో సర్దుకొని నర్సీపట్నం నుండి బయలుదేరి హైదరాబాద్ వెళుతున్న సమయంలో నగర పోలీస్ కమిషనర్ కు రాబడిన పక్కా సమాచారంతో జగ్గయ్యపేట సిఐ వారి సిబ్బందితో కలిసి ఈరోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 30 లక్షలు విలువైన 218 కిలోల గంజాయిని,గంజాయి తరలిస్తున్న రెండు కారులను స్వాధీనం చేసుకొని, అరెస్టు చేయడం జరిగింది. దీనిపై జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పి వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు విచారణ



వేటపాలెం(జనం రిపోర్టర్ ):మండల పరిధిలోని పుల్లరి పాలెం పంచాయతీ లోని సాయినగర్ కాలనీ నందు ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం అధికార బృందం విచారణ చేపట్టారు. కాలనీకి





చెందిన ఇండ్ల స్వాతి భూగర్భ జలాలు కలిసితమై అంటువ్యాధులు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తయని కాలనీ చుట్టూ ఇసుక త్రవ్వకం, రొయ్యల చెరువులు ఉండటంవల్ల అనారోగ్య సమస్యలు తల ఎత్తుతున్నాయని ఫిర్యాదు చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికార బంధం కాలనీలో ఇసుక క్వారీలు రక్షిత మంచినీటి పథకం ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి ఎం అనంత రాములు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి ప్రకాష్ రావు, ఈ ఓ పి ఆర్ డి అన్నం శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఇ నక్కల నాగరాజు పంచాయతీ కార్యదర్శులు నక్కల శ్రీనివాసరావు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు
### పరిశీలించిన కమిషనర్ ఈ.వి రమణబాబు
### అన్నా క్యాంటీన్ సందర్శించిన కమిషనర్ ఈ.వి రమణబాబు

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ ):నందిగామ పట్టణ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా డీలర్ కాలనీ నందు చేపట్టిన పైపులైను పనులను పర్యవేక్షించారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టుచున్న ముక్కపాటి నగర్ నందు జరుగుతున్న పైప్లైన్ మరమ్మతులు దీనికి కేటాయించిన మెటీరియల్ను స్వయంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం అన్నా క్యాంటీన్ ను ఆహార పదార్థాలను స్వయంగా తనిఖీ చేసి సదరు సమయం నందు భోజనం చేయుచున్న ప్రజలను అన్నా క్యాంటీన్ నందు గల ఆహార పదార్థాల గురించి ఎలా ఉన్నాయో అడగ్గా ప్రజలు భోజనం చాలా బాగుందని సంతృప్తి వ్యక్తపరిచారని తెలిపారు. వెంటనే రైతు బజార్లో కేటాయించిన షాపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ పని శ్రీనివాసరావు, సచివాలయ వార్డు సెక్రటరీస్, వార్డు ప్లానింగ్ రెగ్యులైజేషన్ సెక్రటరీస్ పాల్గొన్నారు.

## నక్సలైట్ల పేరుతో ఆదివాసీలపై అమిత్ షా కొనసాగిస్తున్న నరమేదాన్ని ఆపాలి.... ఎన్కౌంటర్ల నరమేదాన్ని పౌర సమాజం ఖండించాలి..... సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 21. వరుస ఎన్ కౌంటర్స్ పేరుతో ఛత్తీస్ గడ్ లో ఆదివాసులను, ఉద్యమకారులను నిర్మూలించే యుద్ధం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. వందల మంది వేటాడి పట్టుకొని చంపుతున్నారు. ప్రభుత్వాలు ప్రజలపై చేస్తున్న యుద్ధం ఇది. ఆదివాసులు విప్లవ ఉద్యమకారులు విదేశీయులు కాదు, దురాక్రమణదారులు కాదు. ఈ దేశ మూలవాసులు, ప్రజల కోసం పోరాడే వారు ప్రజల గుండె గొంతుకలు వారు. కార్పొరేట్ వర్గాల వనరుల దోపిడీకి, మోడీ, అమిత్ షా ఫాసిస్టు రాజ్యం ప్రజలను నిర్మూలించడానికి చేస్తున్న ఫాసిస్టు యుద్ధం ఇది. విప్లవ ఉద్యమకారుల సమస్య ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్య. చర్చల ద్వారానే పరిష్కరించాలి, కానీ అసమ్మతి, ఉద్యమాలను నెత్తురు టేరుల్లో ముంచడం, నిర్మూలనకు వేల మంది పారా మిలటరీ బలగాలను దింపడం, శత్రు దేశాలపై చేసే విధానం అనుసరించడం దుర్మార్గమైన విధానం.ఎన్ కౌంటర్ దాడులను, హత్యాకాండను, మనుషులను వేటాడి చంపడం చర్యలు ఆపాలి. రెండు పక్షాలు యుద్ధం చేసుకుంటున్నామన్న విధానం వీడాలి, చర్చల ద్వారానే పరిష్కరించాలి. కార్పొరేట్ వర్గాల కోసం కాదు ప్రభుత్వాలు పని చేయాల్సింది. ప్రజలకు శాంతి, కూడు, గుడ్డ, జీవిత భద్రత కల్పించాలి.ఇటీవల బీజాపూర్, కాంకర్ అలానే నేడు జరిగిన గంగులూర్ ఎన్కౌంటర్ నరమేధాన్ని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ఖండిస్తున్నది. ఈ కార్యక్రమంలో డి లచ్చన్న సిహెచ్ ఐలయ్య ఈ ముత్తయ్య ,ఎండి కాసిం,కే ఎల్లయ్య, బి రామచందర్, తదితరులు అమరులకు జోహార్లు అర్పిస్తూ, పౌర సమాజం దీనిపై తీవ్ర నిరసన తెలపాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.

## పలు అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనర్ ఈ.వి రమణబాబు అన్నా క్యాంటీన్ సందర్శించిన కమిషనర్ ఈ.వి రమణబాబు




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ ):నందిగామ పట్టణ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా డీలర్ కాలనీ నందు చేపట్టిన పైపులైను పనులను పర్యవేక్షించారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టుచున్న ముక్కపాటి నగర్ నందు జరుగుతున్న పైప్లైన్ మరమ్మతులు దీనికి కేటాయించిన మెటీరియల్ను స్వయంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం అన్నా క్యాంటీన్ ను ఆహార పదార్థాలను స్వయంగా తనిఖీ చేసి సదరు సమయం నందు భోజనం చేయుచున్న ప్రజలను అన్నా క్యాంటీన్ నందు గల ఆహార పదార్థాల గురించి ఎలా ఉన్నాయో అడగ్గా ప్రజలు భోజనం చాలా బాగుందని సంతృప్తి వ్యక్తపరిచారని తెలిపారు. వెంటనే రైతు బజార్లో కేటాయించిన షాపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ పని శ్రీనివాసరావు, సచివాలయ వార్డు సెక్రటరీస్, వార్డు ప్లానింగ్ రెగ్యులైజేషన్ సెక్రటరీస్ పాల్గొన్నారు.

## చించల్ పేట్ గ్రామంలో ఘనంగా ఊరడమ్మ జాతర..!! ఘనంగా బోనాలు పోతురాజుల విన్యాసాలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): నవాబుపేట్ మండల పరిధిలోని చించల్ పేట గ్రామంలో గత రెండు రోజుల నుండి ఊరడమ్మ జాతర జరుగుతున్న శుభ సందర్భంగా స్థానిక



ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటివారు ఊరడమ్మ జాతరలో అంగరంగ వైభవంగా డప్పు చప్పుళ్ళతో, పోతురాజుల విన్యాసాలతో మారుమోగిన చించల్ పేట్ గ్రామం...నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట్గ్రామంలో జరిగిన ఊరడమ్మజాతరలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల స్థానికశాసనసభ్యులుకాలే యాదయ్యఎమ్మెల్యే గారితో ప్రజాప్రతినిధులు, భక్తులు మరియు గ్రామస్తులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు యువతీ యువకులు అందరూ పెద్దయెత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి,సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం...... జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వికారాబాద్ పోలీసుల ఆధ్వర్యం లో కొండా బాల కృష్ణ రెడ్డి పంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో వికారాబాద్ జిల్లాలో ట్రాఫిక్ సమస్యను,పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని కోరారు.అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల(బ్లాక్ స్పాట్స్ )ను



గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు,ఆటో డ్రైవర్లు మరియు పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు.అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.అనంతరం జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల సంబంధించిన ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో డి టి ఓ పి. వెంకట్ రెడ్డి , వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి , ఎం వి ఐ జోసెఫ్ , వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ ,సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## విజ్ఞాన్స్ బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్ ల మధ్య అవగాహన ఒప్పందం




పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ బెంగళూరులోని బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెంగళూరులోని బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్ అండ్ డీ వైస్ ప్రెసిడెంట్ మురళీక్రిష్ణ మీనన్, బిజినెస్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ స్ట్రాటజిక్ సర్వీసెస్ హెడ్ మనోగరన్లతో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, హ్యాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్, ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్మెంట్ ప్రాజెక్ట్లను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్షాప్లు, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, సెమినార్లు మరియు ఇండస్ట్రీ%-%అకాడెమియా ఇంటరాక్షన్స్ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మాస్టర్స్, పీహెచ్డీలు పూర్తి చేయడానికి కావలసిన సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్ అండ్ డీ వైస్ ప్రెసిడెంట్ మురళీక్రిష్ణ మీనన్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనం న్యూస్ కి స్పందన


జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

మేము ఎవరి మాట వినం!!
ఏ అధికారైనా మాదారికి రావాల్సిందే!!!

నార్పల(జనం రిపోర్టర్ ):నార్పల మండల కేంద్రంలో ఉన్న పాత బస్టాండు నందలి ఆటోలు ఇష్టారాజ్యంగా నిలబెట్టుతూ ఉండడం గమనార్హం. రెండు లేక మూడు సంవత్సరాల క్రితం ఆటోలు నిలబెట్టుకోవడానికి పంచాయతీ అధికారులు పంచాయతీ కాంప్లెక్స్ వెనుక వైపు వున్న కూతలేరు వంక సమీపంలో ఒక ఆటో స్టాండ్ ను నిర్మించడం జరిగింది. కానీ ఈ ఆటో స్టాండ్ లో ఆటోలు నిలబడకపోగా ముళ్లపొదల చెట్లతో ఆటో స్టాండ్ అంతా నిండిపోవడం విశేషం. పాత బస్టాండు నందు ప్రయాణికులు నిలబడడానికే స్థలం లేక విలువిల్లాడుతుంటే, బస్సులు బస్టాండ్లో తిప్పుకొని రావడానికి నానా అవస్థలు ఆర్టీసీ బస్సు డ్రైవర్లు పడుతున్నారు. గతంలో పలుమార్లు ఆటోలు బస్టాండ్ లో నిలుపుకోవడం వలన ఆర్టీసీ బస్సులు వెనుక వైపు తిప్పుకొను క్రమంలో ఆటోలను ఢీకొట్టడం, ఆర్టీసీ సిబ్బందికి మరియు ఆటోల వారికి ఘర్షణలు జరగడం వంటి సంఘటనలు అనేకంగా వున్నాయి. ఈ మధ్యనే మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల ఆటో స్టాండ్ ని మరమ్మతులు చేయించి ప్రారంభించారు. అలాగే ఆటోలు బస్టాండులో నిలబడితే వెయ్యి రూపాయలు అపరాధ రుసుము ఉంటుందని ఆటో డ్రైవర్ల అందరికీ తెలిసేలా చెత్త ట్రాక్టర్ ద్వారా చాటింపు వేయించినది. అయినప్పటికీ ఆటో వాళ్ళు పంచాయతీ కార్యదర్శి ఆదేశాలను బేఖాతరు చేసి పాత బస్టాండ్ లోనే ఆటోలను నిలువుతూ ఉండడం గమనార్హం. ఒక ప్రభుత్వ అధికారి ఆదేశాలు పాటించకపోగా కూరలో కరివేపాకు లాగా అధికారి ఆదేశాలను తీసివేయడం హాస్యాస్పదంగా ఉందని ప్రజల భావన. ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన ఆటో స్టాండ్ ఎప్పుడు పూర్తిగా ఉపయోగంలో వస్తుందో! అసలు రాదో!! అధికారులకే తెలియాలని ప్రజలు మల్ల గుల్లాలు పడుతున్నారు.

నార్పల(జనం రిపోర్టర్ ):నిన్నటి రోజున జనం న్యూస్ దినపత్రికలో ప్రచురితమైన " మేము ఎవరి మాట వినడం!! ఏ అధికారైన మాదారికి రావాల్సిందే!!!" అనేదానికి ప్రతిస్పందనగా పంచాయతీ కార్యదర్శి పాత బస్టాండ్ లో ఉన్న ఆటోలను ఖాళీ చేయించి పంచాయతీ కాంప్లెక్స్ వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న ఆటో స్టాండ్ లో ఆటోలో నిలపమని లేనియెడల యధా ప్రకారంగా పాత బస్టాండ్ లోనే ఆటోలు నిలబడితే వెయ్యి రూపాయల అపరాధ రుసుము విధిస్తానని తెలిపారు. ఆటోలను బస్టాండులో నిలబడకుండా అధికారులు సర్పంచులు,చర్యలు తీసుకున్నందుకు గ్రామ ప్రజలు మరియు ఆర్టీసీ బస్సు డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. కొసమెరుపు ఏమిటంటే ఇది ఒక రోజుతో అంతం కాకుండా ఇది నిరంతరం కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## వైయస్సార్ కార్యకర్తకు నివాళులర్పించిన అంబటి.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 16వ వార్డు వైయస్సార్సీపి నాయకుడు, ఎస్టి రాష్ట్ర నాయకుడు దేవరకొండ గోపి తమ్ముడు అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పొన్నూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మంగళవారం గోపి తమ్ముడు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గోపి కుటుంబాన్ని ఆయన పరామర్శించి తమ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగ జాతర పాల్గొన్నాఆకుల విజయ్ కుమార్,



నార్పల మండల(జనం రిపోర్టర్ ): కేంద్రంలో జరిగిన గంగా జాతర కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించుకున్న నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) దర్శన చేసుకున్న అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించిన ఆలయ అర్చకులు, జాతరకు విచ్చేసిన ఆకుల బాబు కి పూలమాల వేసి సత్కరించిన నార్పల రజక సంఘం వారు

## సిఎం.ఆర్.ఎఫ్ 16 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



మడకశిర(జనం రిపోర్టర్ ):మడకశిర పట్టణంలో విశ్రాంతి భవనం నందు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి చేతుల మీదగాముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మడకశిర నియోజకవర్గ పరిధిలో 16 మంది లబ్ధిదారులకు 19 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి లు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 40 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ పథకంలోనికి రాని రోగులకు తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ధిదారులకు సహాయం అందుతుందని అన్నారు.అంతేకాకుండా అనేక రోగాలకు ఆపరేషన్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పేదవారి ఆరోగ్యానికి, జీవితాలకు కూటమిప్రభుత్వం అండగా నిలుస్తుదని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి ఆర్థిక భరాసా కల్పిస్తున్నారని తెలిపారు. రోగాలకు సీఎంఆర్ఎఫ్ నుండి సహాయమందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , టిటిడి బోర్డు మెంబర్ 'ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , అగలి జడ్పిటిసి సభ్యులు ఐదు మండలాల కన్వీనర్లు మద్దనకుంటప్ప. మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి, బూదిపల్లి జయరామప్ప,సర్పంచులు. కౌన్సిలర్లు . నాయకులు . కార్యకర్తలు . లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## బాధితు మహిళలకు మేమున్నాం అనే భరోసా కల్పించాలి... మహిళా రక్షణ కు షీ టీమ్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం... మీ రక్షణ మా బాధ్యత మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 21. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని షీ టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్ అధికారులు, సిబ్బంది తో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ డీసీపీ కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్స్ ప్రధానంగా హాట్ స్పాట్స్ ను ప్రతి రోజు సందర్శించడం, స్కూల్స్ , కళాశాలలో అదేవిధంగా ప్రధాన కూడళ్ల వద్ద మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు, మహిళా యువతలో ఉండే హాస్టల్స్, ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి, అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలి, అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి.భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు అండగా పోలీస్ ఉందనే మనోధైర్యాన్ని కల్పించాలి, భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. లైంగిక వేధింపులకు గురైన మహిళలు, లేదా బాలికల కు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలి. మహిళ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయినటువంటి కేసులలో, ఫ్యామిలీ కౌన్సిలింగ్ కు వచ్చేటువంటి కేసులలో భార్య భర్తల మధ్య గొడవలు సమస్యలు ఉన్నట్లయితే, విడిపోవడంతో జరిగే అనర్థాలను వివరించాలని సర్దుకుపోతేనే సంసారం సాఫీగా సాగుతుందని నచ్చ చెప్పాలని, చిన్న సమస్యలకే తొందరపడి వీడి పోవద్దని కోర్టుల చుట్టూ తిరుగుతూ అన్ని విధాలా నష్టపోతున్నారని, భార్యాభర్తలిద్దరూ ఒకరికొకరు అర్థం చేసుకుంటే జీవితం బాగుంటుంది అని, కౌన్సిలింగ్ నిర్వహించి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్చార్జి మహిళా ఎస్సై హైమ, భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి :

### చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల (జనం రిపోర్టర్ ): తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఇచ్చిన6 గ్యారంటీలను అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా ఆరు గ్యారంటీలనుఅమలు చేస్తున్నారని చేవెళ్ల ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లోని ఉన్న పేద ప్రజలందరినీ ఆదుకునేందుకు అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉన్నదాన్ని ఆయన అన్నారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల పంపిణీ పథకాల పై ఎంపిక కానీ అర్హులైన లబ్ధిదారులకు ఆయా గ్రామాల లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , అధ్యక్షులు , కార్యకర్తలు లబ్ధిదారుల అందరి అప్లికేషన్ ( వినతి పత్రం) లు ఆయా గ్రామ సంబంధిత అధికారుల సమక్షంలో అందజేయాలని వారికి ఈ పథకాలు అందే విధంగా మండల పార్టీ అధ్యక్షులు , ముఖ్య నాయకులు చొరవ తీసుకుని ప్రజలందరికీ ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల అనుకుంటామని అన్నారు.

## ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):అటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని,.21,31లనువెంటనే రద్దు చేయాలని 50సంవత్సరాలు నిండిన ప్రతి ఆటో డ్రైవర్ కు రూ,10 వేలు పెన్షన్ ఇవ్వాలని ఏఐటియుసి గుంటూరు జిల్లా కార్యదర్శి మేడా.హనుమంత్ రావు అన్నారు. మంగళవారం పొన్నూరు పట్టణంలో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులతో కలిసి కరపత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగాశ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల24వ తేది గుంటూరు సిపిఐ కార్యాలయంలో జరిగే గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలనుజయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమములో ఆటో యూనియన్ నాయకులుసుబ్బయ్య, వెంకయ్య, రత్న బాబు,అధ్యక్షులు సత్యన్నారాయణ, ఏఐటియుసి పొన్నూరు పట్టణ కార్యదర్శి గోవిందరాజు, పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు అరేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు విచారణ





వేటపాలెం (జనం రిపోర్టర్ ): మండల పరిధిలోని పుల్లరి పాలెం పంచాయతీ లోని సాయినగర్ కాలనీ నందు ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం అధికార బృందం విచారణ చేపట్టారు. కాలనీకి చెందిన ఇండ్ల స్వాతి భూగర్భ జలాలు కలుషితమై అంటువ్యాధులు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తయని కాలనీ చుట్టూ ఇసుక త్రవ్వకం, రొయ్యల చెరువులు ఉండటంవల్ల అనారోగ్య సమస్యలు తల ఎత్తుతున్నాయని ఫిర్యాదు చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికార బంధం కాలనీలో ఇసుక క్వారీలు, రక్షిత మంచినీటి పథకం ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి ఎం అనంత



రాములు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి ప్రకాష్ రావు, ఈ ఓ పి ఆర్ డి అన్నం శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఇ నక్కల నాగరాజు పంచాయతీ కార్యదర్శులు నక్కల శ్రీనివాసరావు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## గురుదక్షిణ స్వచ్ఛంద సంస్థ లో ఘణంగా జరిగిన మండల చైతన్య తేజ పుట్టినరోజు వేడుకలు



వరంగల్ (జనం రిపోర్టర్ ): మండల రవిందర్ గురుదక్షిణ సంస్థ నిత్యాన్నదానం లో గత మూడు సంరాలుగా అనేకమంది అవసరర్థులకు మహోన్నత అన్నప్రసాద వితరణ నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతుంది .ఈ సందర్భంగా తాము స్వయంగా కార్యక్రమం లో పాల్గొని ఆకలి కి ఎదురు



చేసే అవసర్థులకు ఆహారం అందించడం దాతలు తమకు ఎంతో తృప్తిగా ఉందని తెలియచేయగా ఈ అన్నదానంలో పాలు పొందిన వృద్దులు కడు పేదలు మానసిక వికలాంగులు అందులు సంస్థ నిర్వాహకులు చైతన్య తేజ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దాతలు ముందుకొచ్చి సహాయం అందచేస్తే మరింత మందికి ఆహారం అందచేయగలమణి నిర్వాహకులు ధనలక్ష్మి శ్రీనివాస్ కోరడమైనది. 7382873955 9391343822 దాతలు ఈ నెంబర్లను సంప్రదించగలరు.



## మొక్కజొన్న పంటలో మెలుకువలు పాటించండి.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని కట్టేటంపూడి , పచ్చలతాడి పర్రు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వి రామకోటేశ్వరి , స్థానిక మండలం వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది సురేష్ బాబు, సుమజా గాంధీ, కట్టెంపూడి మాజీ సర్పంచ్ యక్కటి పద్మారావు , జనసేన నాయకులు యక్క టి రామయ్య , రైతులు హాజరైనారు.మొక్కజొన్న లో కాండం తొలుచు పురుగు ఉనికిని గమనించడం జరిగింది. దీని నివారణకు కార్బో ఫ్యూరాన్ 3 గుళికలు ఎకరాకు 10 కిలోలు చొప్పున మొవ్వు సుడులలో వేయాలని రైతులకు సూచించారు.మొక్కజొన్న పైరుకు పోటాస్ వాడకం యొక్క ప్రయోజనాన్ని తెలియజేయడం జరిగింది.

## ప్రభుత్వం ఆదేశానుసారం ప్రశాంతంగా జరిగిన గ్రామసభలు....

### అంతర్గం తాసిల్దార్, స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్.....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: పెద్దపల్లి జిల్లా జనవరి 21.ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిరంతర ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామసభలు మొదటి విడతగా ఆరు గ్రామపంచాయతీ లలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, మండల ప్రజాపరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ తెలిపారు. ఈ సందర్భంగా అంతర్గం తాసిల్దార్ తుమ్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా వాటికోసం ఇదివరకు గ్రామం ప్రజలు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఎవరు అర్హులు ఎవరు అనర్హులని దరఖాస్తు జాబితాను సవరణ చేసి, తుది



జాబితాను పంపించడం జరిగింది. దీనిలో భాగంగానే గ్రామపంచాయతీలలో గ్రామసభల ద్వారా ప్రజలు దరఖాస్తు చేసుకున్న జాబితాలోని దరఖాస్తుదారుల పేర్లను ప్రజల మధ్య చదివి వినిపించడం జరిగిందని, జాబితాలో ఉన్నటువంటి దరఖాస్తు దారులు అర్హుల, అనర్హుల అని ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకోవడం జరిగిందని, ప్రజల అభిప్రాయాల మేరకు దరఖాస్తుదారుల జాబితాను తుది నిర్ణయం చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకొని జాబితాలో వారి పేర్లు రానివారు ఎవరైతే ఉన్నారో వారు దిగులు పడవద్దని, ఇది నిరంతర ప్రక్రియ కాబట్టి ప్రతి ఒక్కరు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ప్రభుత్వం మళ్లీ తగిన న్యాయం చేస్తారని దీనికి ప్రజలు ఎవ్వరూ కూడా బాధపడవద్దని, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, అంతర్గాం తహసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధికారి, వేణు, తూము రవీందర్ పటేల్, మహమ్మద్ అబ్దుల్ అలీమ్ తెలిపారు. అనంతరం మండలంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈ జాబితాను వెంటనే సవరణ చేసి, అర్హులైన దరఖాస్తుదారులకు తగిన న్యాయం చేయాలని ఇటీవల విడుదల చేసిన జాబితాలో కొంతమంది అనర్హుల పేర్లు రావడం జరిగిందని, కావున వెంటనే ఈ జాబితాను సవర్ణ చేసి అర్హులైన వారిని గ్రహించి వెంటనే ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్హులైన వారికి అందే విధంగా చూడాలని, అంతర్గం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణు, అంతర్గం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తుము రవీందర్ పటేల్, మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, మండల ప్రజా పరిషత్ గ్రామ పరిపాలన అధికారి బైరి వేణుమాధవ్, సూపర్డెంట్ కర్ణాకర్, పెద్దపల్లి జిల్లా డిఆర్డిఓ కలిందిని, ఎంఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అధికారి గాజుల లీల, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక

### తూర్పులక్ష్మీపురం యం పి యు పి పాఠశాల లో గ్రామాపంచాయితీ 2025-26అభివృద్ధి ప్రణాళిక



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు సర్పంచ్ వీరంరెడ్డి సత్యరాణి నాగభార్గవి అధ్యక్షతనగ్రామ సభ నిర్వహించారుగ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జిముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ రోసోర్స్ మేపింగ్ వేయడం, తడి చెత్త పొడి చెత్త వేసుకొనుటకు డస్ట్ బిన్స్ పంపిణీచేపట్టారు.ఈ సందర్భంగా యం పి పి గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ.తూర్పు లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేలా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు. పంచాయతీ కార్యవర్గం సూచనలతో పారిశుధ్యం తదితర అంశాలపై పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు.ఈ జీపీడీపీ గ్రామ సభలో సంకల్పంగా ఆరోగ్యవంతమైన గ్రామంముగా ఎంపిక చేసుకోవడం



జరిగిందిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఎం.పి.టి.సి ఇజనగిరి ప్రసాద్, ఉప సర్పంచ్ బూరెల అప్పారావు, పలువురు మండల స్థాయి అధికారులు పాలకవర్గ సభ్యులు రౌతు శ్రీనివాస్, నైనాళాశెట్టి బృహద్, చందక వీరలక్ష్మి,ముసురుపాము రాంబాబు, నాయకులు గంగిశెట్టి సత్యనారాయణ,వీరంరెడ్డి సర్వేశ్వరరావు, అంగన్వాడి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

### విశాఖ ఉక్కును కాపాడటంలో చంద్రబాబు నాయుడు పాత్ర అనిర్వచనీయం..మీడియాకు విడుదల చేసిన లేఖలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా :



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):విశాఖ ఉక్కుబిఆంధ్రుల హక్కు అని నినాదంకు 100% న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. దశాబ్దాల కాలంగా మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే సామర్థ్యం గల ఉక్కు పరిశ్రమగా విశాఖ స్టీల్ ప్లాంట్ కొనసాగుతుంది. అంతటి సామర్థ్యం గల ఈ పరిశ్రమ గత కొద్దికాలంగా ఆర్థిక సంక్షోభం తో కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే.ఈ పరిశ్రమను ప్రైవేటుపరం చేయాలని కొందరు ప్రయత్నిస్తుండగా, దాన్ని ఎలాగైనా కాపాడుకోవాలని ఎందరో పోరాటం చేస్తున్నారు.గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ పరిశ్రమ ప్రైవేట్ పరం అయిపోతే, దాని ఆస్తుల అమ్ముకోవాలని చూసింది, గతంలో జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి తన కేసుల మాఫీ కోసమే మాట్లాడారు తప్పించి, ఏనాడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క నయా పైసా కూడా తీసుకు రాలేకపోయారు. అదే మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఎన్నో విజయాలు సాధించిన, కేంద్రం నుండి ఎన్నడూ లేని విధంగా, భారీ స్థాయిలో నిధులు రాబడుతుంది. ఎన్డీఏ కూటమి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరిగెత్తేలా చేస్తుంది.ఆంధ్రుల ఆత్మ అభిమానమే ప్రధాన లక్ష్యంగా పుట్టిన టిడిపి పార్టీ 1998 నుండి ఈ విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధి కోసం, సంరక్షణ కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ వస్తుంది. నాడు ఎర్రన్నాయుడు పోరాట ఫలితంగా, నేడు మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పోరాటాల ఫలితంగా ఈ ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం విడుదల చేసింది.ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారములోకి వచ్చినప్పటి నుండి విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక ప్రయత్నాలు చేస్తూ వస్తుంది. వారి కృషి ఫలితంగా కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ సుమారు 11,440 కోట్ల రూపాయల ప్యాకేజీని విశాఖ ఉక్కు కోసం కేటాయించింది. ఆంధ్రుల హక్కును విశాఖ ఉక్కును కాపాడడంలో మా నాయకులు చంద్రబాబు నాయుడు ప్రయత్నం అనిర్వచనీయమైనదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మా నాయకులు చంద్రబాబు ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం నిరంతరం చేసే పోరాటం, శ్రమ ఫలితమే ఈనాటి కేంద్ర ప్రభుత్వం అనౌన్స్ చేసిన ఈ ప్యాకేజీ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ కృషి ఫలితంగానే విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోగలిగామని నేను నిస్సందేహంగా చెప్పగలను. ఈ సందర్భంగా మా నాయకులు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కి, మరియు ఇతర పెద్దలకు మా నియోజవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,అని మీడియాకు విడుదల చేసిన లేఖలో ఎం ఎల్ ఏ సత్య ప్రభ లేఖ లో తెలియచేసారు.

## యర్రవరం యం పి యు పి పాఠశాల లో మహిళా అవగాహన సదస్సు :



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం, యర్రవరం గ్రామం లో,యం పి యు పి పాఠశాల నందు గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక 2025-26 లో భాగంగా మహిళా గ్రామ సభ నిర్వహించారు. ఎర్రవరం గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు అధ్యక్షతన చేపట్టినఈ మహిళా గ్రామ సభకు టీడీపీ నేతలు బస్వా ప్రసాద్ మైరాల కనకరావు, తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తోట వెంకటేశ్వరరావు లు హాజరయ్యారు. వి పి ఆర్ పి ప్రణాళిక,మహిళా స్నేహ పూర్వక గ్రామం, బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర్మ, విద్యా కమిటీ చైర్మన్ పంపన ప్రసాద్, మహిళా పోలీస్ మెర్సీ, అంజలి, సభ్యులు, ప్రజా ప్రతినిధులు,,సి. సి. వెలుగు సిబ్బంది, , గ్రామ సమైఖ్య సభ్యులు (ఎస్ హెచ్ జి గ్రూప్ ), గ్రామ స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు , ఆహార భద్రత కార్డులు అందజేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 21. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు , ఆహార భద్రత కార్డులు అందజేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 1, 2, 6,7, 11, 12, 16, 17, 21, 22, 26, 27, 31. 32, 36,37, 41, 42, 46, 47 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించగా 31 వ డివిజన్ , 27 వ డివిజన్ లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇళ్ల కొరకు సుమారు 35, 000 ధరఖాస్తులు రాగా క్షేత్ర పరిశీలన చేసి 28, 539 మంది పక్కా ఇల్లు లేని వారీగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఇందులో 1790 మంది స్వంత స్థలం కలిగి ఉండగా 26, 749 మంది కి స్వంత స్థలం లేదని గుర్తించడం జరిగిందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ , జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో అర్హుల%శీ%దరికీ ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. 31వ. డివిజన్ లో నిర్వహించిన వార్డు సభలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ... రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 3179 ధరఖాస్తులు రాగా 2701 కుటుంబాలు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీ కి అర్హులయ్యారని అన్నారు. మరో 9704 మంది రేషన్ కార్డుల్లో తమ కుటుంబ సభ్యుల పేర్లు




చేర్చడం తదితర సవరణల కొరకు ధరఖాస్తు చేసుకోగా, వాటిని కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ జాబితాలో పేర్లు లేని వారు తెల్ల కాగిత%శీ%పై తమ పేరు , కుటుంబ సభ్యుల పేర్లు , ఆదార్ సంఖ్యలు , చిరునామా , ఫోన్ నెంబర్ , కులం తదితర వివరాలు రాసి ధరఖాస్తు సమర్పిస్తే కూడా నమోదు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రాధాన్యతా ప్రకారం అర్హత పొందిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) దాసరి వేణు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. జాబితాలో పేరు రాక వార్డు సభల్లో ధరఖాస్తు ఇవ్వలేకపోయిన వారు తరువాత ప్రజా పాలన కేంద్రాల్లో కూడా ఇవ్వవచ్చని అన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి , కల్వల శిరీష సంజీవ్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , ముస్తాఫా , రామగుండం మండల తహసిల్దార్ కుమార స్వామి , వన్ టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి , నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , జమీల్ పాషా , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం 3, 4, 8. 9. 13, 14, 18, 19, 23, 24, 28, 29, 33, 34, 38,39, 43, 44, 48, 49 డివిజన్ లలో వార్డు సభలు జరగనున్నాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com